ఘనంగా వైఎస్సార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-దర్శి : ప్రజా నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలు వేసి జన్మదిన కేకును కట్ చేసి అనంతరం గడియారం స్తంభం వద్ద వైఎస్ విగ్రహాలకు పూలమాలు వేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు పాల్గొన్నారు. రెడ్డి కాంప్లెక్స్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ వెన్నపూస వెంకటరెడ్డి, విసిరెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షులు చెన్నారెడ్డి, కుమ్మెత అంజిరెడ్డి, సోము దుర్గారెడ్డి, తిరుపతిరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు కోరే సుబ్బారావు, ఎస్కే అమీన్ భాష, గంజి వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

పేదవాడి గుండెచప్పుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని అన్ని గ్రామాలలో స్వర్గీయ మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను వైయస్సార్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి ఆధ్వర్యంలో 74 వ జయంతి వేడుకలను పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అక్కడ చేరుకున్న ప్రజలకు స్వీట్, హాట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు ఎస్ రామసుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ పల్లె పోగు వరాలు, ఎంపీటీసీ వన్నె బోయిన అంకమ్మ. మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్కే అక్బర్ అలీ. గ్రామ వైస్ సర్పంచ్ వెన్న సత్యనారాయణరెడ్డి, కుందూరు శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్ఆర్

చింతలచెరువు సత్యనారాయణరెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగు రాష్ట్రాల ప్రజల జన హృదయ నేత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి శనివారం వైయస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కనిగిరి చెక్ పోస్ట్ వద్ద వైయస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. చింతలచెరువు మాట్లాడుతూ వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రం సుభిక్షంగా ఉందని రైతు రుణమాఫీ, జలయజ్ఞం, ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ ఫలాలు అందించారన్నారు. వైసిపి నాయకులు కార్యకర్తల మధ్య భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మూడు వేల మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏఎంసీ చైర్మన్ సరితరెడ్డి, హనుమంతునిపాడు జడ్పిటిసి దద్దాల నారాయణ యాదవ్, మాజీ జెడ్పిటిసి వైఎం ప్రసాద్ రెడ్డి, రవీంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్ ప్రసంగిస్తూ వైఎస్ఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, పాతకొట్టు పిచ్చి రెడ్డి, నరాల కొండారెడ్డి, సత్యంరెడ్డి, అనంతరెడ్డి, పుట్లూరి రవీంద్ర, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, అంబాల సుబ్బారెడ్డి, మేడం ఆదిరెడ్డి, మారం వెంకటేశ్వర రెడ్డి, కంది వెంకటేశ్వర రెడ్డి,చిన ఇర్లపాడు సర్పంచ్ ముద్దా బాబు, మిట్టా రమేష్, సురేష్ బాబు, కౌన్సిలర్ పులి శ్రీను,ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటరత్నం మరియు ఎంపీటీసీ సభ్యులు నాగేశ్వరావు, నందనవనం ఎంపిటిసి నారాయణస్వామి,కాసిం, మాజీ అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్ షేక్ లతీఫ్, వెంకట్రావు, రాము యాదవ్, ఏయంసీ డైరెక్టర్ దద్దాల రాములు, హనుమంతుని పాడు ఎంపీటీసీ వుడుముల సుబ్బారెడ్డి, మోపాడు ప సర్పంచ్ లక్ష్మి నారాయణరెడ్డి, ముత్యాల సుధాకరెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

గంజాయి ముఠా అరెస్టు

- రూ.రెండు లక్షల విలువైన 21కిలోల గంజాయి స్వాధీనం
- జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ వెల్లడి

విశాలాంధ్ర-ఒంగోలు క్రైం : ఇతర రాష్ట్రాల నుండి జిల్లాకు గంజాయిని తరలించి విక్రయిస్తున్న ముఠాను అరెస్టు చేసి వారి నుండి రూ.2లక్షల విలువైన 21 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ తెలిపారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కేసు తాలూకా వివరాలను ఎస్పీ వివరిస్తూ అల్లూరు సీతారామ జిల్లా పాడేరుకు చెందిన వంతల వెంకట్రావు బాపట్ల జిల్లా బల్లికురవకు చెందిన బండారు వీరశేఖర్ కనిగిరి మండలం గాజుల పాలెంకు చెందిన బింగి యోహాన్, మద్దిపాడు మండలం వెల్లంపల్లికి చెందిన జి దుర్గారావు, చీమకుర్తికి చెందిన పాలపర్తి ప్రభుదాసు కట్టా కోటయ్య,నాగులూరి కమలమ్మలను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. మొదటి ముద్దాయి వెంకట్రావుకు ఆర్థిక సమస్యలు ఎక్కువగాఉండటంతో ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయి తీసుకుని ప్రకాశం, బాపట్ల జిల్లాలలో విక్రయిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం చీమకుర్తి ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తుండగా గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఎవరైనా జిల్లాలో గంజాయి రవాణా చేసినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. గంజాయి అక్రమరవాణా చేస్తున్న ముఠాను పట్టుకోవటంలో ప్రతిభ కనపరిచిన ఒంగోలు డిఎస్పీ బి నారాయణ స్వామిరెడ్డి, రూరల్ సిఐ శ్రీనివాసులరెడ్డి, ఎస్ఐలు, రామిరెడ్డి, ఆంజనేయులు, శ్రీకాంత్,సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కారం చేయాలి

జిల్లా ఫ్యాప్టో సెక్రెటరీ దద్దాల శ్రీనివాసులు

విశాలాంధ్ర-కనిగిరి : ప్రభుత్వం ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని జిల్లా ఫ్యాక్టో సెక్రెటరీ జనరల్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కనిగిరిలో ఫ్యాప్టో సంహాక సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆదివారం ఒంగోలులోని రంగా భవన్లో జిల్లా స్థాయిలో జరుగు ఫ్యాప్టో సదస్సును జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు ఖాజా, రాజ్ కుమార్,తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలోని 6 మండ లాల్లోని ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సిహెచ్ వెంకయ్య, మండల నాయకులు రమణారెడ్డి, జిల్లాని, బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, మాలాద్రి, తుమ్మ వెంకటేశ్వర్లు, ప్రేమ్ కుమార్, గొరిగే రంగారావు పాల్గొన్నారు.

రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వ్యవసాయానికి అధిక ప్రాధాన్యమిస్తూ సాగులో అన్ని దశలలోనూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని జాయింట్ కలెక్టర్ శ్రీ కె. శ్రీనివాసులు చెప్పారు. డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా పథకంలో భాగంగా 2022 ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రైతులకు పరిహార విధులను రైతుల ఖాతాలలో జమ చేయడానికి శనివారం ప్రకాశం భవనంలోని స్పందన హాలులో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్‌తో పాటు జడ్.పి. చైర్ పర్సన్ శ్రీమతి. బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, ఓడా ఛైర్మన్ శ్రీమతి ఎస్. మీనా కుమారి, ఒంగోలు నగర మేయర్ శ్రీమతి గంగాడ సుజాత, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా, సున్నా వడ్డీ, యంత్ర సేవా, ఆర్.బి.కె.ల ఏర్పాటు, ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ, సూక్ష్మ సేద్యం, పండ్లతోటల అభివృద్ధి. విత్తన సబ్సిడీ వంటి 16 రకాల సేవలను ఈ నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. గత ఖరీఫ్ సీజన్లో జరిగిన పంట నష్టానికి ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే పంటల బీమా చెల్లిస్తోందన్నారు. ఈ విధంగా జిల్లాలో దిగుబడి ఆధారిత పంటల బీమా ద్వారా 56,574 మంది రైతులకు రూ.172.22 కోట్లను మరియు వాతావరణ ఆధారిత పంటల బీమా ద్వారా 16, 777 మంది రైతులకు రూ.8.802 కోట్లను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ రెండు విభాగాలలో కలిపి జిల్లాలో 73, 351 మంది రైతులకు రూ. 181.02 కోట్ల మేరకు ప్రయోజనం కలుగుతున్నట్లు చెప్పారు. దిగుబడి తగ్గడం ద్వారా ఇంత పెద్ద మొత్తంలో బీమా పరిహారం పొందడం ద్వారా రాష్ట్రంలో ప్రకాశం జిల్లా నాలుగవ స్థానంలో నిలిచిందన్నారు.

'హర్షిణి' ప్రాంగణ ఎంపికల్లో 137 మంది విద్యార్థులకు కొలువులు

విశాలాంధ్ర-ఒంగోలు : శనివారం శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరిగాయి, ఈ ఎంపికలలో హైదరాబాదు, చెన్నైకి చెందిన ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలు పాల్గొన్నాయి. ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ విప్రోకు 41 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి నెలసరి వేతనం రూ.20వేలు, చెన్నైకి చెందిన ఎన్‌సిఆర్ టెక్నాలజీస్ కంపెనీకి 76 మంది ఎంపికయ్యారు. వీరి నెలసరి జీతం రూ.15వేలు, హైదరాబాదుకు చెందిన 3ఐ ఇన్ఫోటెక్ కంపెనీకి 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి నెలసరి జీతం రూ.18వేలు, హైదరాబాదుకు చెందిన ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ ఎస్సెయిర్ కంపెనీకి 5 గురు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి నెలసరి వేతనం రూ.20వేలు అని సంస్థ చైర్మన్ గోరంట్ల రవికుమార్ తెలియజేశారు. ఇవే కాకుండా ఈ నెల 13వ ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ అయిన హెసిఎల్, టెక్ మహేంద్ర, అమెజాన్ కంపెనీల ప్రాంగణ ఎంపికలు జరుగనున్నట్లు, ఈనెల 16న యాక్సిస్ బ్యాంక్, టాటా క్యాపిటల్ కంపెనీల ప్రాంగణ ఎంపికలు జరుగుతాయని తెలియజేశారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు ప్రాంగణ ఎంపికల ద్వారా 437 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని తెలియజేశారు. ఇంకా రాబోయే రోజులలో క్యాంపస్ ప్లేస్మెంట్స్ ద్వారా మా కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి ఉద్యోగం పొందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందరికీ అభినందనలు తెలియజేశారు, ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అని కరస్పాండెంట్ గోరంట్ల కవిత, కళాశాల ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి, ఏవో శ్రీనివాసరావు, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

వైఎస్ఆర్ ఆశయాలను కొనసాగిస్తాం

వైసీపీ కొండపి ఇన్‌చార్జ్ వరికూటి అశోక్ బాబు

విశాలాంధ్ర-జరుగుమల్లి : మండల కేంద్రమైన జరుగుమల్లిలో ప్రజా నేత, రైతు బాంధవుడు స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు వైసీపీ నాయకులు దుంపా అనిల్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కొండపి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ వరికూటి అశోక్ బాబు పాల్గొని రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ కె.పున్నారావు, ఒంగోలు పట్టణ మహిళా అధ్యక్షురాలు పల్లా అనురాధ, జేసియస్ ఇంఛార్జి తాటికొండ రామచంద్రరావు, దగ్గుమాటి హను మారెడ్డి, డీలర్ కృష్ణా రెడ్డి, ఎక్స్ ఎంపిటిసి కల్లగుంట శ్రీను, ఎక్స్ సర్పంచ్ హరిబాబు, బత్తిన మనోహర్ రావు, నల్లూరి సురేంద్ర, బద్రి, బద్ధిపూడి సురేష్, తగరం రూబేను, బల్లేల అనిల్ కుమార్‌రెడ్డి, శ్రావణ్ మరియు స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పెద్ద దోర్నాల : మండల కేంద్రంలోని నటరాజ్ సెంటర్లో డాక్టర్ వైయస్సార్ విగ్రహం వద్ద శనివారం వైయస్సార్ జయంతి వేడుకలను వైయస్సార్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ గుమ్మా పద్మజ యల్లేష్, సర్పంచ్ చిత్తూరు హారిక, వైయస్సార్ నాయకులు స్థానిక విగ్రహానికి, పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. పేదల పక్షపాతి రైతు బాంధవుడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల పక్షపాతి, రైతు బాంధవుడు అని గంటా రవణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నటరాజ్ సెంటర్ వద్ద గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రసూల్, జోగి వెంకటనారాయణ, రాంభూపాల్ రెడ్డి, బొగ్గరపు రమేష్, ఆంజనేయ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మహానేతకు నీరాజనం

విశాలాంధ్ర-పీసీపల్లి : పేదల గుండెల్లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్నారని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎవరు మర్చిపోలేరని ఎంపీపీ వైస్ ఎంపీపీ జఫన్యా చెరుకూరి సతీష్ కుమార్ అన్నారు. మండలంలో శనివారం వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులుఅర్పించి స్వీట్లు పంచు కున్నారు. ఈ కార్యక్రమంలో మండలం వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం హాజరత్ గూడెంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద శనివారం హాజరత్ గూడెం సర్పంచ్ షేక్.మహబూబ్ పిరా ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు, ఎంపీపీ చెగిరెడ్డి. తులసమ్మ ముఖ్య అతిథిగా హాజరై వైఎస్ఆర్ జయంతి వేడుకలను నిర్వ హించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ షేక్.ఆసియా, డిష్ బాబు, వైసిపి సీనియర్ నాయకులు, స్థానిక ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలో గల తేజ వృద్ధా శ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, నిత్యావసర సరుకులు శనివారం పంపిణీ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా మండలంలోని బూచేపల్లి వర్గ నాయకులు తేజ వయో వృద్ధాశ్రమంలో జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి పి.మధుసూదన రెడ్డి, మాజీ ఎంపీపీలు జి.మోషే, కోట రామిరెడ్డి తదితరులు ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు, నిత్యావసర వస్తువులను అందిం చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గుజ్జుల యోగి రెడ్డి, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇంద్ర సేనారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు పెద్దిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కొండారెడ్డి, తాళ్లూరు-2 ఎంపీటీసీ వై ప్రభుదాసు, ఎస్ కొండారెడ్డి, తిరుపతి రెడ్డి, ప్రకాశం జిల్లా వైసీపీ యూత్ ప్రధాన కార్యదర్శి జక్కుల రామకృష్ణ, నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, కొండలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కనిగిరి : మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను కనిగిరిలో శనివారం వైఎస్ఆర్సిపి నాయకుడు సాన రమణారెడ్డి అత్యంత వైభవంగా జరిపారు. కనిగిరి నియోజకవర్గ ముఖ్య నాయకుడు సాన రమణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు భారీగా గార్లపేట రోడ్డులోని వైఎస్ఆర్ విగ్రహానికి చేరుకొని పూలమాలేసి నివాళు లర్పించారు. అనంతరం వాసవి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, రొట్టెలు, దుప్పట్లు, నిత్యవసర వస్తువుల అందించారు. అలాగే కనిగిరి ఎస్ కే ఆర్ బధిరుల పాఠశాలలో చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి జోహార్ వైయస్సార్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు షేక్ నాయబ్ రసూల్, ఫిరోజ్, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, రమణ య్య, నారాయణ, గురవయ్య, తిరుపతయ్య, బాల చెన్నయ్య, వాసు, ప్రకాష్ రావు, ప్రసాదు, శ్యాం సుందర్, రంగయ్య, ఏడుకొండలు పాల్గొన్నారు.

పేదల పక్షం సీఎం జగన్



విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పేదల కోసం పరితపిస్తూ పేదల పక్షపాతిగా నిలిచారని రాష్ట్రరెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణలు అన్నారు. వైయస్సార్ 74వ జయంతి వేడుకలు మండల కేంద్రమైన హనుమంతునిపాడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే జగన్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీటీసీలు, ఉడుముల వెంకట సుబ్బా రెడ్డి, నారాయణస్వామి, తాని గుండాల తిరుపతిరెడ్డి (మాజీ) సర్పంచ్ మారం రెడ్డి రవీం ద్రారెడ్డి, మాజీ సర్పంచ్ గొబ్బిళ్ళ శ్రీనివాసులు,కత్తి తిరిపాలు, వెంకటస్వామి, కొండమరాజు, వైయస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ భూమిరెడ్డి అధ్వర్యంలో

విశాలాంధ్ర-సీఎస్‌పురం : శనివారం మండలం లోని అయ్యలూరివారిపల్లి గ్రామము నందు సి.యస్. పురం మండల వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి అధ్వర్యంలో మహనేత వైఎస్ఆర్ 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భూమిరెడ్డి రామిరెడ్డి, పొకల రమణా రెడ్డి, ముత్యాల రవిచంద్ర పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

విశాలాంధ్ర - ఒంగోలు : దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా వైసీపీ కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకే వెంకటరెడ్డి, ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి, వుడా ఛైర్మన్ శింగరాజు వెంకట్రావు మీనాకుమారి, మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, పలు విభాగాలకు చెందిన ఛైర్మన్లు, కార్యకర్తల నడుమ వైఎస్సార్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. వైఎస్సార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వైసీపీ ఒంగోలు నగర అధ్యక్షులు కటారి శంకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. 33వ డివిజన్‌లో కార్పొరేటర్లు పెద్దిరెడ్డి, భాస్కరరెడ్డి, డివిజన్ అధ్యక్షులు పండిటి కాశీరావుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి ఆధ్వర్యంలో మాతాశిశు వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆర్ నితిన్‌రెడ్డి, పి.శ్రీహరిరెడ్డి ఆధ్వర్యంలో చర్చి సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమాలలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులో శనివారం మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి జన్మదిన కార్యక్రమాన్ని టంగుటూరు బస్టాండ్ సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్ పార్టీ కొండేపి నియోజకవర్గం ఇంచార్జ్ వరికూటి అశోక్ బాబు విచ్చేసి బస్టాండ్ సెంటర్లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్‌ని కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డిని పెట్టిన పథకాలు ద్వారా ప్రజల గుండెల్లో ఎప్పుడు శిరస్థాయిగా నిలిచి పోయారని 108 ఆరోగ్యశ్రీ సంక్షేమ పథకాలు వల్ల చిరంజీవిగా హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు హరిబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ చింతపల్లి హరి బాబు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం

- వైసీపీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడని వైసిపి మండల కన్వీనర్ బోగోలు వెంకటసుబ్బారెడ్డి అన్నారు. మండల కేంద్ర మైన పుల్లలచెరువులోని వైఎస్సార్ సెంటర్లో డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి మండల కన్వీనర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ,ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చాడన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉడుముల.శ్రీనివాసరెడ్డి, ఎంపిపి.మందాలాజర్, జడ్పిటిసి వాగ్యానాయక్, సచివాలయ మండల కన్వీనర్ దోమకాలు. వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు ఆవులకోటిరెడ్డి, కొర్లకుంట. జానకీరఘు, లింగంగుంట్ల రాములు, వేముల.వెంకటేశ్వర్లు, ఎం.వాసు, కె.కాశయ్య, డి.హనుమంతరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ప్రజాదరణ పొందిన మహానేత వైయస్సార్ అని ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అన్నారు. దివంగత సీఎం వైయస్సార్ జయంతి వేడుకలను శనివారం నాగులుప్పలపాడులో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి ఎంపీపీ దంపతులు పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ నాడు వైయస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జననేతగా పేరు ప్రఖ్యాతలు సాధిం చాడన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపో యాడన్నారు ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు పోలవరపు శ్రీమన్నారాయణ, మారేళ్ల శేషయ్య, పోలినేని కోటేశ్వరరావు, పొద పవన్, మున్నంగి వెంకట్రావు, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఉరి వేసుకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం లోని పెద్దనల్లకాల్వ గ్రామంలో చెగిరెడ్డి కాశయ్య వయస్సు 51 సంవత్సరాలు. ఉరి వేసుకొని చనిపోయి నాడు. శనివారం రోజు ఉదయం ఇరుగుపొరుగు వారు గుర్తించి అతని భార్యకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న కంభం ఎస్ఐ వి.నాగమల్లేశ్వరారావు. మృతికి గల కారణాలు పోలీసు దర్యాప్తులో తెలియాల్సివుంది.

మిగులుగా 182 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మండలాల వారీగా మిగులుగా 182 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులు తేలారు. గిద్దలూరు మండలంలో32, చీరాల 30,కంభం 27.ఒంగోలు 25,కొమరోలు 22,నాగులుప్పల పాడు 20,దొనకొండ 18,హెచ్ఎం పాడు 12, మార్కాపురం 12,ఎర్రగొండపాలెం 10,ఇంకొల్లు 10,కనిగిరి 9,వెలిగండ్ల 8,పర్చూరు 7, కొరిసపాడు 5పుల్లలచెరువు 4,జె పంగులూరు 3,అర్ధవీడు 3,రాచర్ల 3,అద్దంకి 2,మద్దిపాడు 2,చీమకుర్తి 2,సిఎస్ పురం 2,వేటపాలెం 2,చిన్నగంజాం 2,కారంచేడు 2,కొనకల మెట్ల 2,దర్శి 1,బెస్తవారిపేట 1, యద్దనపూడి1, మార్టూరు 1, టంగుటూరు 1, కొత్తపట్నం 1 వంతున ఉపాధ్యాయులు ఉన్నట్లుగా గుర్తించారు.

ప్రజల కోసం పరితపించిన మహానేత వైఎస్ఆర్

విశాలాంధ్ర-సింగరాయకొండ : పేద ప్రజల కోసం పరితపించిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కొండేపి నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా మండలంలోని కందుకూరు రోడ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరికూటి అశోక్‌బాబు హాజరై మాట్లాడారు.

డాక్యుమెంట్స్ పోయినవి

మండలంలోని మంగమూరు గ్రామ కాపరస్తుడు **దమ్మాల బ్రహ్మయ్య కుమారుడు దమ్మాల శ్రీనివా సులు(52)** అదే గ్రామానికి చెందిన **సర్వే నంబర్ 236 లోని 68సెంట్లు భూమికి సంబంధించి286/2010లో** రిజిస్ట్రేషన్ జరిగిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ పత్రాలను బ్యాగులో పెట్టుకొని మంగమూరు గ్రామం నుండి ఆటోలో సంతనూతలపాడుకు వస్తుండగా మార్గ మధ్యంలో డాక్యుమెంట్స్ పత్రాలు జారీ పోయినవి దొరికిన వారు క్రింది అడ్రస్సుకు అందించగలరు.

దమ్మాల శ్రీనివాసులు,
సంతనూతలపాడు మండలం,
మంగమూరు గ్రామం
ఫోన్ నెంబర్ 9963328328

21న ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సదస్సు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఈ నెల 21వ తేదీన అనంతపురంలో జరిగే ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి కృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సదస్సు గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ముడి సరుకుల ధరలు తగ్గించి సబ్సిడీ ధరలకు అందించాలన్నారు. ఎల్కేజీ నుంచి ఉన్నత విద్య వరకు రజకుల పిల్లలకు పాఠశాలలో సీట్ల రిజర్వేషన్లు ఉచితంగా ఇవ్వాలన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు మరియు పక్కా గృహాలు కేటాయించడంలో రజకులకు ప్రథమ స్థానం కల్పించాలన్నారు. రజకులపై జరిగే దారులను అరికట్టేందుకు సామాజిక భద్రత చట్టాన్ని తీసుకొచ్చి రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ నాయకులు నక్కా తిరుపతయ్య, వెంకట శివయ్య తదితరులు పాల్గొన్నారు.

తానా మహాసభల్లో మోపాడు గ్రామస్తులు

విశాలాంధ్ర-పామూరు : అమెరికాలో జరిగే తెలుగువారి ఆత్మగౌరవానికి సంబంధించిన తానా మహాసభలలో పామూరు మండలం మోపాడు గ్రామానికి చెందిన గుర్రం వెంకటేశ్వర్లు కుమారుడు గుర్రం గోపి, సోదరుని కుమారుడు గుర్రం శ్రీకాంత్ తానా మహాసభలలో పాల్గొని తెలుగువారిని ఆత్మీయంగా పలకరించారు.

అమెరికాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలుగువారు నిర్వహించే తానా మహాసభలు గర్వించదగ్గ పరిణామమని ఎందరో నాయకులు, ప్రముఖులు పాల్గొంటారని గుర్రం సోదరులు తెలిపారు. పార్లమెంటు సభ్యులు రఘు రామకృష్ణంరాజు, పార్లమెంటు సభ్యులు కనకమేడల, పరిటాల శ్రీరామ్ తదితర ప్రముఖ నాయకులను ఆత్మీయంగా పలకరించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకే దక్కుతుందని పేర్కొన్నారు. అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు గారిని, హిందూపురం శాసనసభ్యులు, నట కిశోరం నందమూరి బాలకృష్ణను కలుస్తామని, వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బసవతారకం క్యాన్సర్ ట్రస్ట్‌కు తెలుగు వారి తరఫున భారీ విరాళాన్ని అందజేస్తామని గుర్రం గోపి, గుర్రం శ్రీకాంత్ తెలిపారు.

సంక్షేమం అభివృద్ధి వైసీపీకి రెండు కళ్లు
- గంగసాని, యాదాల

విశాలాంధ్ర-పామూరు : సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు లాగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రగతి పదములు నడిపిస్తున్నారని వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, వైసిపి మండల యువజన అధ్యక్షులు పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ లు అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్జీవో కాలనీ నాలుగు, ఐదు, ఆరు లైన్ రోడ్ల ఏర్పాటుకు గంగాసాని హుసేన్‌రెడ్డి, యాదాల వెంకట సాయికిరణ్‌లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్లు విద్యుత్తు నీరు మొదలగు మౌలిక వసతులు కల్పించడమే కాకుండా, ప్రతి ఇంట సంక్షేమ పథకాలను అర్హులకు పార్టీలకతీతంగా అందిస్తున్న ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, వైసిపి పట్టణ అధ్యక్షులు షేక్ చాంద్ భాషా (సెంట్రింగ్ బుజ్జి), కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా నాయబ్ రసూల్, ఎంపీటీసీ సభ్యులు షేక్ అబ్దుల్ , గట్ల విజయభాస్కర్‌రెడ్డి, నాయబ్, కోటపాటి రవికుమార్‌రెడ్డి, స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, గోవిందయ్య, ఆవుల నారాయణ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కాంక్రీట్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని మాధవరం గ్రామంలో తూర్పు గంగవరం నుండి తాళ్లూరు వరకు వెళ్లే ప్రధాన ఆర్ అండ్ బి రహదారి ప్రక్కన సైడ్ కాలువుల నిర్మాణానికి కాంక్రీట్ పనులను ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ తాటికొండ రేణుక తదితరులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కొత్తూరు నుండి సైడ్ కాలువల నిర్మాణానికి కాంక్రీట్ పనులను ప్రారంభించారు. దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సహాయ సహకారాలతో, ప్రత్యేక నిధులతో సైడ్ కాలువల నిర్మాణానికి ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ తాటికొండ శ్రీనివాస్‌రావు తెలిపారు. మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నుసుం రాజా, గ్రామ వైసిపి నాయకులు తూము వెంకటేశ్వరరెడ్డి, శివారెడ్డి, జయరామిరెడ్డి, గుంటి గంగ దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కటకం శెట్టి శ్రీనివాసరావు, గంగవరం వైసిపి నాయకులు యాడిక యల్లమందారెడ్డి, ఎస్సీ నాయకులు దేవదానం, మాధవరం గ్రామం వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

1363 మంది రైతులకు పంట బీమా

విశాలాంధ్ర-కొమరోలు : డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఉచిత పంటల భీమా పరిహారం ఖరీఫ్ (2022) నగదు సహాయాన్ని విడుదల చేశారు. మండలములో ఈ పథకం ద్వారా 1937.3 ఎకరాలలో 1363 మంది కంది సాగుచేసిన రైతులకు ఎకరాకు రూ.12433/- చొప్పున 2.408కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు మండల వ్యవసాయశాఖ అధికారి రాజశ్రీ తెలిపారు.

వైఎస్ ఆశయాలే జగన్ లక్ష్యం

విశాలాంధ్ర-మార్కాపురం : తుదిశ్వాస వరకు రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడిన మహోన్నత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. స్వర్గీయ డాక్టర్ వైయస్ 74వ జయంతి వేడుకల సందర్భంగా శనివారం పాత బస్టాండ్‌లోని వైయస్ విగ్రహానికి ఆయన పూల పనులు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వైసిపి పార్టీ కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో పరిపాలన రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని వాటి ఫలితంగా అన్ని వర్గాల ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తికరంగా సేవలు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళి కృష్ణ ,పట్టణ వైసిపి అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె ఇస్మాయిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ గోల మారు శ్రీనివాస్‌రెడ్డి, వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు బొగ్గరపు శేషయ్య, పత్తి రవిచంద్ర, వైసీపీ మున్సిపల్ కౌన్సిలర్లు డాక్టర్ సిహెచ్ కనకదుర్గ, బుస్సెట్టి నాగేశ్వరరావు, కె నగేష్ పాల్గొన్నారు.

వీహెచ్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో

విశాలాంధ్ర-మార్కాపురం : స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకలు శనివారం స్థానిక విహెచ్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా జరిగాయి. ఈ సంధర్బంగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, తర్లుపాడు మండల జడ్పీటీసీ వెన్నా ఇందిరాలు వైయస్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు, కళాశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం వెన్నా దంపతుల అధ్వర్యంలో మానసిక వికలాంగుల స్కూల్ లో విద్యార్థులకు అన్న ప్రసాదం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉష ఈశ్వరన్, వైసిపి నాయకులు బట్టగిరి గోపి, గాయం శ్రీనివాసరెడ్డి, మానసిక వికలాంగుల స్కూల్ ప్రిన్సిపాల్ భాను తదితరలు పాల్గొన్నారు.

జయంతి వేడుకలో ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-కంభం : కంభంలోని కందులాపురం సెంటర్లో శనివారం జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొని, వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే అన్నా ఎమ్మెల్యే అన్నా ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ జయంతి

వేడుకలు నిర్వహించారు. అనంతరం వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

విశాలాంధ్ర-వెలిగండ్ల : వైయస్సార్ జయంతి వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. గుడిపాటిపల్లిలో సర్పంచ్ దంపతులు కటికల వెంకటరత్నం, రిబ్కా, జాల్లపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, పందువ సర్పంచ్ మల్లెల మహేష్, రాళ్లపల్లి సర్పంచ్ గోన

సుదర్శన్, ఎంపీటీసీ దంపతులు గిద్ద బ్రహ్మయ్య, తిరుపతమ్మ, వెలిగండ్ల తాతపూడి సురేష్ బాబు, నాగిరెడ్డిపల్లిలో పాణ్యం మురళి ఆధ్వర్యంలో జరిగిన జయంతిలో జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు జెడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేటికీ ప్రజలు ఆరోగ్య ద్రవ్యంగా ఆరాధిస్తున్న నాయకుడు సభ్యులు వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆయన బాటలో నడుస్తూ ప్రజలకు ఎన్ని దండగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగూర్ యాదవ్, వైస్ ఎంపీపీ 2 తాతపూడి మేరీ పుష్ప, సింగల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, మండల సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్ర మణ్యం, ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దొనకొండ: దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్ రాజశేఖరరెడ్డి జయంతీ ఎంపీపీ బోరిగొర్ల ఉషామురళీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటరులోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఆమె నాయకులు, కార్య కర్తలతో కలిసి పూలమాలలు వేసి

ఘనంగా నివాళులర్పించారు. భారీ కేకును కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో నాయకులు కొంగలేటి గ్రేస్‌కుమారి దేవానంద్, మిందాల మంగమ్మ, రాచగొర్ల మహేష్, గుంటు అమ్మాజీ అజయ్, బండారు రాజు, ముజాయిద్, జొన్నకూటి సుబ్బారెడ్డి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్వీనర్ క్రిష్టారెడ్డి ఆధ్వర్యంలో:...

స్థానిక బస్టాండు సెంటరులోని వైఎస్ఆర్ విగ్రహానికి వైసీపీ మండల కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి ఆధ్వర్యంలో

నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్ఆర్ సేవలను కొనియాడారు. అనంతరం భారీ కేకు కట్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కాకర్ల సతీష్‌కుమార్‌రెడ్డి, నూనె వెంకటరెడ్డి, ఐలూరి శ్రీనివాసరెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి, గొంగటి పోలిరెడ్డి, కాలూరి రమణయ్య అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : తన కొన ఊపిరి వరకు కూడా మాట తప్పను, మడమ తిప్పను అనే ఆత్మస్థైర్యంతో పనిచేసిన మహా నేత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. శనివారం వగ్గం పల్లి గ్రామంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

25న రైతు కూలీ సదస్సును జయప్రదం చేయండి

సంయుక్త కిసాన్ మోర్చా
జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : ఈనెల 25వ తేదీన ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలోని నల్లూరి అంజయ్య మీటింగ్ హాలులో నిర్వహించే రైతు కూలీ సదస్సును జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు పిలుపునిచ్చారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో శనివారం సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు దేశంలోని రైతులను వ్యవసాయ కూలీలను చేసే మోసాల పై చైతన్యం కలిగించేందుకు ఈనెల 25వ తేదీన సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా దేశంలో ఏడాదికి ఇతర దేశాలతో పోల్చుకుంటే ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి సంబంధించి రూ.3 లక్షల కోట్లు దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా అన్ని వస్తువులపై ఎమ్మార్పీ ధరలు ఉన్నాయని అయితే రైతాంగం కొనుగోలు చేసే ట్రాక్టర్లపై ఎందుకు ఎమ్మార్పీ ప్రకటించడం లేదని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్తూ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు మద్దతు ధర ఇవ్వటమే

కాకుండా చట్టబద్ధత కల్పిస్తానని రాతపూర్వకంగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని ధ్వజమెత్తారు. దేశానికి అన్నం పెడుతున్న రైతులకు మాత్రం ఎందుకు ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని, నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని పక్కనపెట్టి తన సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తుందన్నారు. ఈనెల 25న నిర్వహించే సదస్సులో ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమాన్ రెడ్డి, ఆచార్య రంగా కిసాన్ భవన్ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య ,ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెంద్యాల హనుమంతరావు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు నాగరాజు, అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

15,16 తేదీల్లో లార్డ్ కృష్ణాలో బ్యాడ్మింటన్ సెలక్షన్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : లార్డ్ కృష్ణ బ్యాట్మింటన్ అకాడమీ మరియు ప్రకాశం జిల్లా బ్యాట్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15,16 వ తేదీలలో అండర్ 11,13,15,17,19 విభాగంలో బాల, బాలికల,స్త్రీ, పురుషుల జిల్లా స్థాయి బ్యాట్మింటన్ సెలెక్షన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా బ్యాట్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు జె ఎస్ లక్ష్మన్‌రెడ్డి, కార్యదర్శి పి.విజయ్ కృష్ణ, ట్రెజరర్ అశోక్‌రెడ్డి మరియు లార్డ్ కృష్ణ బ్యాట్మింటన్ అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళి కృష్ణ, కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలియచేసారు. ఒంగోలు మంగమూరు రోడ్ సురక్షా టవర్స్ లార్డ్ కృష్ణ బ్యాట్మింటన్ అకాడమీ ఇండోర్ స్టేడియంలో జులై 15,16 తేదీలలో సెలెక్షన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఆసక్తి కల బ్యాట్మింటన్ క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డ్, వయస్సు ధ్రువీకరణ సర్టిఫికేట్‌తో ఈ నెల 13వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఫోన్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు సింగల్ ఎంట్రీ ఫీజ్ రూ. 400, డబల్స్ ఎంట్రీ ఫీజ్ రూ. 800 రుసుము చెల్లించాలని, పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు లార్డ్ కృష్ణ బ్యాట్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో భోజన వసతి ఏర్పాటు కలదని నిర్వాహకులు తెలియచేసారు. పేర్లు.నమోదు కొరకు 9398 260109, 8886584960, 9905756789 నంబర్లకు సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

విశాలాంధ్ర-నాగులప్పలపాడు : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్ రాజశేఖరరెడ్డి అని ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి యాదాల అశోక్ బాబు అన్నారు. శనివారం మండలంలోని మట్టిగుంట గ్రామంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి యాదల అశోక్ బాబు, నాగులుప్పలపాడు జడ్పిటిసి సభ్యురాలు యాదల రత్నభారతిలు పాల్గొన్నారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సకల జన భాంధువుడు, అపర భగీరథుడు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్ని వర్గాల వారికి రాజకీయ పార్టీలకు అతీతంగా ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అందించిన మహానయుడు రాజశేఖర్ రెడ్డి అదే స్ఫూర్తితో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా సంక్షేమ పథకాలతో ప్రజల ఇంటి వద్దకే పాలన అందిస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డిదే కావున రానున్న ఎన్నికలలో జగన్మోహన్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించి మరలా ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోపెట్టాలని అని అన్నారు. జడ్పిటిసి రత్నభారతి మాట్లాడుతూ రైతన్నలకు పెద్దపెట్ట వేసిన ఘనత వైయస్ కుటుంబానికి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ అధ్యక్షులు సూరిబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇస్తర్ల అంజయ్య, గ్రామ ఉపసర్పంచ్ వెంకాయమ్మ పాల్గొన్నారు.

రెడ్డి కమ్యూనీటి డెవలప్‌మెంట్ సొసైటీ కన్వీనర్‌గా అంబారపు దామోదర్‌రెడ్డి

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండల రెడ్డి కమ్యూనీటి డెవలప్ మెంట్ సొసైటీ కన్వీనర్‌గా కొమరోలు మండలం సర్విరెడ్డి పల్లి గ్రామానికి చెందిన అంబారపు దామోదర్‌రెడ్డిని నియమించి

నట్లు సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రపురెడ్డి సురేంద్రరెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రెడ్డి కమ్యూనీటి డెవలప్ మెంట్ సొసైటీలో అందరిని కలుపుకొని ఇతర రెడ్డి సంఘాలతో సమన్వయమై క్రమ శిక్షణతో ముందుకు వెళ్లి రెడ్డి జాతి సమస్యల పట్ల అవగాహన పెంచుకొని రెడ్డి జాతి ఐక్యతకోసం, అభివృద్ధి కోసం అన్ని విధాలా చేయూతనిస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసి రెడ్డి కమ్యూనీటి డెవలప్ మెంట్ సొసైటీని బలోపేతం చేయాలని వారు నియామకపుపత్రంలో పేర్కొన్నారు.

బెల్లం ఊట ధ్వంసం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : నల్లమల అటవీ ప్రాంతంలోని కొర్రపోలు చెంచు గిరిజన గూడెంలో శనివారం పెద్ద దోర్నాల ఎస్సై పి.అంకమ్మరావు, ఎస్ఈబి సిఐ ఎన్ రాగమయి మరియు సిబ్బందితో కలిసి శనివారం నల్లమల అరణ్యంలోని కొర్రపోలు ప్రాంతంలో కార్డెన్ సర్చ్ నిర్వహించి నాటు సారా తయారీకి సిద్ధంగా ఉన్న బెల్లము ఊటను, బట్టీలను కనుగొని ధ్వంసం చేశారు. ఎస్సై అంకమ్మరావు మాట్లాడుతూ నాటుసారా కాపుకాయడం అమ్మడం చట్టరీత్య నేరమని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబి సీఐ రాగమయి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా వైఎస్ఆర్

మాజీమంత్రి శిద్దా రాఘవరావు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మాజీమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు ఒంగోలులోని తన నివాసంలో రాజశేఖర్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు మాట్లాడుతూ ప్రజల హృదయాల చిరస్థాయిగా చెరగని స్థానం పొందిన వ్యక్తి మన రాజశేఖర్‌రెడ్డి అని శిద్దా రాఘవరావు కొనియాడారు. అపర భగీరథుడు బడుగు బలహీన వర్గాలకు అండగా నెనున్నాను అంటూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జనరంజకం పాలన అందించిన ఘనత దివంగత నేత రాజశేఖరరెడ్డికి దక్కింది అని అన్నారు. మరణం లేని మహామనిషి ఆశయ సాధనలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందింది అని అన్నారు. నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి నేడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజల హృదయ విజేతలుగా నిలిచారని శిద్దా పేర్కొన్నారు.

పేదల సంక్షేమానికి పాటుపడిన వైఎస్ఆర్
- మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : పేదల ఆర్థికాభివృద్ది కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి అని కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ కావలి నియోజకవర్గం పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గోను చంద్రశేఖర్‌రెడ్డి, ఏలిక నాగేశ్వరరావు, షేక్ ఖాసింపీర, షేక్ మహబూబ్ బాషా, షేక్ అహమ్మద్, బలభద్ర ప్రభాకర్, ఖాదర్ బాషా, ఉప సర్పంచ్ టి బాబురావు, మాజీ ఎంపిటిసి మునగల వెంకట నారాయణరెడ్డి, యంపిటిసి గొను వెంకటేశ్వరరెడ్డి, షేక్ ఖాదర్, రాంబాబు, యన్.యయాద్రి, ఆరవ నారాయణ, డొల తిరుపతయ్య, సూరి, గురయ్యా,దుగ్గిరెడ్డి రాము, అంకయ్య,రాజ రత్నం,షేక్ అబ్దుల్,షేక్ బుజ్జి,రామకృష్ణ,బోయన మహేంద్ర,రుసుం ఖాదర్,నరేష్, మాలకొండయ్య,స్కూల్ చైర్మెన్ ఇరగని మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.

కావలి పట్టణంలో...

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కావలి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డితో కలిసి కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ కావలి నియోజకవర్గం పరిశీలకులు కదిరి బాబురావు రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. తత

విశాలాంధ్ర-కొమరోలు : గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ నేత, మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి అధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జన్మదినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కొమరోలు లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి కామూరి రమణారెడ్డి పూలమాల వేసిన ఇవ్వాలి అర్పించారు. భారీ కేకను ఏర్పాటు చేసి కామూరి రమణా రెడ్డి కోసి వైసీపీ నేతలకు, అభిమానులకు పంచి పెట్టారు. ఎంపీపీ కామూరి అమూల్య, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దివ్యాంగ పిల్లలకు అన్నదానం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా కొనకనమిట్ల మండల దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు నుసుము బాలచంద్రుడు శనివారం కనిగిరిలోని మానసిక దివ్యాంగ పిల్లల ఆశ్రమంలోని 70 మంది దివ్యాంగులకు తన సొంత నిధులతో ఒకరోజు భోజనం ఏర్పాటు చేశారు. తొలుత కేక్ కట్ చేసి తోటి దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల ఆశ్రమం ప్రిన్సిపాల్ ఎస్ సుబ్బారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొనకనమిట్ల : వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో గల వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ వైయస్సార్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎం మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యుడు ఏ ఏడుకొండలు మండల వైకాపా కన్వీనర్ మోరాశంకర్ రెడ్డి మాజీ ఎంపీపీ ఉడుముల రామ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : మండలంలో వైయస్సార్ జయంతి వేడుకలను ఘనముగా నిర్వహించారు. మండలంలోని బొట్ల గూడూర్, ఇనిమెర్ల, లక్ష్మీ నరసాపురం, రావిగుంటపల్లి, వగ్గంపల్లి పడమర కట్టకింద పల్లి తదితర గ్రామాలలో వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పట్టణంలోని వైయస్సార్ రోడ్డులో గల వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి గజమాలతో నివాళులర్పించారు. అనంతరం వైఎస్ఆర్ బొమ్మతో ఉన్న ద్విచక్ర వాహనాన్ని హుస్సేన్ రెడ్డి, యాదాల సాయికిరణ్‌లు ప్రారంభించారు.

విశాలాంధ్ర-కురిచేడు : కురిసేడు మండలములో వైయస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు కురిచేడు మండలములో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ప్రథమంగా ప్రధాన కూడలి గాంధీ బొమ్మ వద్ద వైఎస్ఆర్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. భారీ కేకును కట్ చేసి పంచిపెట్టారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన భారీ కేక్ కట్ చేసి అర్పించారు. స్థానిక ఎస్సీ పాలెం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. మండలంలో బయ్యవరం గ్రామంలో పొట్లపాడు గ్రామంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పులిహార పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నుసం వెంకట్ నాగిరెడ్డి నారు శ్రీనివాసరెడ్డి ప్రిన్సిపాల్ నాగిరెడ్డి కానాల శివారెడ్డి సయ్యద్ జానీ ఎంపీటీసీ బుల్ల వెంకట నరసయ్య వైయస్సార్ పార్టీ నాయకులు బెల్లం చంద్రశేఖర నుసుమ్ చిన్న వెంకటరెడ్డి బువ్వ చిన్ని తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి, రైతు బాంధవుడు వైఎస్ఆర్
- జయంతి వేడుకల్లో మద్దిశెట్టి రవీంద్ర

విశాలాంధ్ర-తాళ్లూరు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి పేదల పక్షపాతి, రైతు బాంధవుడు అని దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు తాళ్లూరు మండల వైసీపీ ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులో వైయస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జూనియర్ కళాశాల వద్ద గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మద్దిశెట్టి రవీంద్ర, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి తదితరులు భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే కరీముల్లా, మండల సర్పంచుల సంఘ అధ్యక్షులు మారం ఇంద్రసేనారెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి ప్రసాద్ రెడ్డి, పులి బ్రహ్మ రెడ్డి, తూము సుబ్బారెడ్డి, యల్లమందారెడ్డి, గుంటి గంగ దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కటకం శెట్టి శ్రీనివాసరావు, ఎస్సీ నాయకులు దేవదానం,తాళ్లూరు సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మండల వైసీపీ నాయకులు, తాళ్లూరు గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా కొత్తపాలెం గ్రామంలో జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు ఇతర నాయకులు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.